విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 138 | శుక్రవారం 18. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం
- రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళి
- నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజాపాలన దినోత్సవం
- "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు.
- అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది.
- సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం.
- సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది.
- నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది.
- అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు..
- చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి.
- భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది.
- రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడారు.
- హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారు.
- ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు.
- 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది.
- రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భమది.
- ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నాం.
- తెలంగాణ పొరుగు రాష్ట్రాలతోనే కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది.



హైదరాబాద్ తెలంగాణ వాణి)

తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస ్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు. అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు.. చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారు. ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భమది. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నాం. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతోనే కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలు. దేశ తలసరి ఆదాయం కంటే ఇది 91 శాతం అధికం. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నాం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టాం." అని రేవంత్ వివరించారు.

# మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తి: ఉపరాష్ట్రపతి



- భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి ఎంతోమంది మహనీయుల బలిదానం
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవం
- హైదరాబాద్ విముక్తి కోసం పోరాడిన యోధులకు నివాళి
- మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తం
- హైదరాబాద్-జోధ్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధముందంఃకేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్
- ఇక్కడ నిజాం కు వ్యతిరేకంగా అనేకమంది యోధులు పోరాటం చేశారు
- స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం ఎంతో పోరాటం చేసి తెలంగాణను భారత్‌లో కలిపేందుకు కృషి
- అప్పట్లో నిజాంకు వ్యతిరేకంగా ఎంతోమంది వీరులు పోరాటం చేశారు
- సీఎం రేవంత్ రెడ్డి నిజాంను పొగడటం సిగ్గుచేటు : కిషన్‌రెడ్డి
- నిజాంలు అంత మంచివారైతే చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, రావి నారాయణరెడ్డి వారిపై ఎందుకు పోరాటం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి
- నిజాం పాలన పోయినా నిజాం వారసత్వమైన మజ్లీస్ పార్టీ ఇంకా అరాచకాలు సృష్టిస్తోంది

హైదరాబాద్ తెలంగాణ వాణి)

భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి ఎంతోమంది మహనీయుల బలిదానం కారణమని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తొలుత పోలీసు అమరవీరుల స్మృతి స్తూపం వద్ద ఉపరాష్ట్రపతి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ హైదరాబాద్ విముక్తి కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్రమంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు సాయుధ బలగాల నుంచి ఉప రాష్ట్రపతి గౌరవవందనం స్వీకరించారు. విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ కళారూపాలు, వేయిస్తంభాల గుడి, బతుకమ్మ శకటాలను ప్రదర్శించారు. హైదరాబాద్-జోధ్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధముందని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తాను జోధ్‌పూర్ ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానన్నారు. ఇక్కడ నిజాం కు వ్యతిరేకంగా అనేకమంది యోధులు పోరాటం చేశారన్నారు.

## పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల

హైదరాబాద్ తెలంగాణ వాణి)




పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) విడుదల చేసింది. ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న, కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసు ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,77,064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్టు తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఛైర్మన్ వి.వి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు.

## దర్యాప్తు అధికారం ఏసీబీకి లేదు

ఓటుకు నోటు కేసు..
రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ

పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం

నాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన



## సంస్కరణల దిశగా అడుగులు

దేశ పన్ను వ్యవస్థ మరింత బలోపేతం

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్



హైదరాబాద్ తెలంగాణ వాణి) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పన్ను నిబంధనలలో మార్పుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల ఆధారంగా కాకుండా వ్యవస్థకు మిగతా 2లో..

## కేసీఆర్‌కు వందల ఎకరాలుంటే అఫిడవిట్‌లో తప్పులు రాశారా?

- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఉద్యమకారులకు ఆస్తులు తగ్గితే.. కేసీఆర్‌కు రూ.లక్షల కోట్లు వచ్చాయి
- "2004 వరకు కేసీఆర్‌కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు.
- ఎకరా భూమి కూడా లేదని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు.
- కేసీఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి.
- ఎన్నికల అఫిడవిట్ ద్వారా కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికింది.
- పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉద్యమకారులకు ఆస్తులు తగ్గితే.. కేసీఆర్‌కు రూ.లక్షల కోట్లు వచ్చాయని ఆరోపించారు. సీఎం రేవంత్, ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శల నేపథ్యంలో పొంగులేటి స్పందించారు. "2004 వరకు కేసీఆర్‌కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు. ఎకరా భూమి కూడా లేదని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేసీఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్ ద్వారా కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికింది. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. అలాంటప్పుడు అఫిడవిట్‌లో తప్పులు రాశారా?లేకుంటే ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా?ఉద్యమకారుల త్యాగాల పునాదులపై రూ.లక్షల కోట్ల ఆస్తులు సంపాదించారు" అని పొంగులేటి ప్రశ్నించారు.




## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదలైంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఈ నెల 20న ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరించనుంది. నవంబరు 25న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనుంది. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు స్వీకరించనుంది. డిసెంబరు 30న పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు.

గతంలో ఓటున్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) తెలిపారు. మార్చిలో ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీ కాలం ముగియనుంది.

# మా కుటుంబ ఆస్తులు.. రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా?

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- కేసీఆర్‌కు 67 ఎకరాలు మాత్రమే ఉందని అసెంబ్లీ సాక్షిగా సీఎం అంగీకరించారు
- "ఇన్ని రోజులు విష ప్రచారం చేసినందుకు కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి.
- కేసీఆర్ పుట్టినప్పటి నుంచి మా కుటుంబ ఆస్తులెన్నో విచారణకు మేం సిద్ధం.
- రేవంత్ పుట్టినప్పుడు ఆయన ఆస్తులెన్ని.. ఇప్పుడు ఎన్నో విచారణకు సిద్ధమా?
- కేసీఆర్‌కు వ్యవసాయం అంటే మక్కువ. సీఎంగా ఉన్నా వ్యవసాయం చేశారు.
- రేవంత్‌లా భూమిని ఆయన ఆట వస్తువుగా చూడలేదు.
- కేసీఆర్ తండ్రికి వందల ఎకరాలు ఉండేవి. అప్పట్లోనే కేసీఆర్ ఇల్లు రెండెకరాల్లో ఉండేది.
- చింతమడకలోని ఆ ఇంటిని కూడా ప్రభుత్వ స్కూల్‌కి ఇచ్చారు.
- ఎన్ని ఆరోపణలు చేసినా 22ఏ బాధితుల పక్షానే నిలబడతాం.
- ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం"



హైదరాబాద్ తెలంగాణ వాణి)

మాజీ సీఎం కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి విష ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌కు 67 ఎకరాలు మాత్రమే ఉందని అసెంబ్లీ సాక్షిగా సీఎం అంగీకరించారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "ఇన్ని రోజులు విష ప్రచారం చేసినందుకు కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ పుట్టినప్పటి నుంచి మా కుటుంబ ఆస్తులెన్నో విచారణకు మేం సిద్ధం. రేవంత్ పుట్టినప్పుడు ఆయన ఆస్తులెన్ని.. ఇప్పుడు ఎన్నో విచారణకు సిద్ధమా? కేసీఆర్‌కు వ్యవసాయం అంటే మక్కువ. సీఎంగా ఉన్నా వ్యవసాయం చేశారు. రేవంత్‌లా భూమిని ఆయన ఆట వస్తువుగా చూడలేదు. చట్టప్రకారం కేసీఆర్ కొనుగోలు చేసిన భూములపై సీఎం బురద చల్లుతున్నారు. కేటీఆర్ అన్నారు.

## ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ ఆయుధ ప్యాకేజీ



- రూ.26వేల కోట్ల విలువైన ఆయుధాలు సరఫరా!
- 40వేల అత్యంత శక్తిమంతమైన భారీ బాంబులు
- ఇజ్రాయెల్‌తో అమెరికా రహస్య సమావేశం!
- ఏడు అరబ్ దేశాల సైనికాధికారులతో భేటీ

## నక్కల యాదవ రెడ్డిని పరామర్శించిన రాఘవులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చాలలో అనారోగ్యంతో ఉన్న సీపీఎం సీనియర్ నాయకుడు నక్కల యాదవ రెడ్డిని పార్టీ కేంద్ర పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని రాఘవులు అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. అనంతరం యాదవ రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు, జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మారం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం

**పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన**



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట మండలం ధర్మారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, కేవీకే శాస్త్రవేత్త ప్రశాంతి పాల్గొని పౌష్టికాహారంలో ప్రోటీన్ల ప్రాధాన్యత, అంగన్‌వాడీ మెనూ గురించి వివరించారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శ్రీమంతం, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. కౌన్సిలర్ దివ్య, హెచ్‌ఎం తిరుపతి, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**నంది మేడారంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి లక్ష్మణ్‌కుమార్**



**ధర్మారం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మగ్గిడి తిరుపతి, పులి సంధ్య, పుట్ట స్వామి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న అయాష్, కిడ్నీ సమస్యతో ఆపరేషన్ చేయించుకున్న ఎల్తూరి లచ్చయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చిన్నరామయ్యకు ఘన నివాళి

**21వ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో నివాళులు**



**కొమురవెల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్‌లో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ తాడూరి చిన్నరామయ్య 21వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల కోసం పోరాడిన చిన్నరామయ్య ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పునాదులకే పరిమితమైన ప్రభుత్వ పాఠశాల

**15 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని రేకొండ పాఠశాల**



**చిగురుమామిడి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం 15 ఏళ్లుగా పునాదులకే పరిమితమైంది. 30 మందికి పైగా విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ బాలుర వసతిగృహంలో చదువుకుంటున్నారు. వసతిగృహం సమీపంలో కోతుల బెడద ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని రేకొండ గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భగవాన్ జయంతి వేడుకలు

**జగిత్యాల/వెల్గటూర్: సెప్టెంబర్ 17(తెలంగాణ వాణీ ప్రతినిధి)**
మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో శ్రీ విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు వెల్గటూర్ మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేసి స్వీట్స్,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు సంకోజు తిరుమలచారి, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య, సంఘం నాయకులు సుద్దాల రమేష్, సుద్దాల సంతోష్, తోగిటి ప్రభాకర్,బ్రహ్మాండ్లపెల్లి సతీష్,కిషన్, అరుణ్,వడకపురం తిరుపతి, నందయ్య,బొందుగుల సత్తయ్య,జగదీష్, సంకోజు ఈశ్వర్, సంకోజు నరేష్, గొల్లపల్లి



ఆనందం,కొండపర్తి వెంకటాచారీ, తిప్పర్తి సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నానో, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**కొమురవెల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కొమురవెల్లి మండలం మర్రిముత్యాల గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో నానో, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీవామృతం, ఘనజీవామృతం వంటి సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం, పంట దిగుబడిని పెంచుకోవచ్చని సూచించారు. ఏడీఏ పద్మ మాట్లాడుతూ నానో యూరియా, నానో జింక్‌ను వ్యవసాయ శాఖ సూచించిన మోతాదులోనే వినియోగించాలని తెలిపారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఏఓ వెంకట్రామమ్మ, ఏఈఓలు రవళి, భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## లకుడారంలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**కుకునూరుపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి సూచనల మేరకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు కందూరి అయిలయ్య పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షుడిగా మారపాక శివ కుమార్, ఉపాధ్యక్షులుగా గూడెపు దయాకర్, ఎం.డి. ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా ఈగ కనకయ్య, కార్యదర్శిగా మంజ స్వామి, కోశాధికారిగా ఈగ నరసింహులు ఎన్నికయ్యారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎర్ర రాజు, బీసీ సెల్ అధ్యక్షుడిగా దుద్దెడ పవన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అప్సర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సమన్వ యంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఆమె అన్నారు. ప్రజా పాలన ద్వారా పట్టణ ప్రజలకు పారదర్శకమైన సంక్షేమ పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్సీ సర్టిఫికెట్లపై ఫిర్యాదు

**ఎంబీబీఎస్ సీట్లు, ఉద్యోగాలపై సమగ్ర విచారణకు మాండ్**

**వనపర్తి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఆత్మకూర్‌లో బీసీ-బీ కులానికి చెందిన కొందరు నకిలీ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లు, ఉద్యోగాలు పొందుతున్నారని ఆరోపిస్తూ కాడెపాగు అశోక్ ఆత్మకూర్ ఎస్సై జయన్నకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఒకే కుటుంబ సభ్యులకు వేర్వేరు కుల ధ్రువీకరణ పత్రాలు ఎలా జారీ అయ్యాయనే అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. గతంలో జిల్లా కలెక్టర్ నివేదికలో ఆత్మకూర్ ప్రాంతంలో మాదాసి కురవలు లేరని పేర్కొన్న నేపథ్యంలో సర్టిఫికెట్ల జారీపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నకిలీగా తేలిన సర్టిఫికెట్లను రద్దు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై జయన్న విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వల్బాపూర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**వీణవంక, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వీణవంక మండలం వల్బాపూర్ బస్టాండ్ ఆవరణలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వీణవంక మండల యువమోర్చా అధ్యక్షుడు గండు హరికృష్ణ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు మారముళ్ల కొమురయ్య, దొమ్మటి రాజమల్లు, పోతరాజు మహేందర్, బుర్ర కుమార్, ఎట్టెపు మహేష్, పల్లెవేన కుమారస్వామి, ఉడుత సదయ్య, ఊకంటి సత్యనారాయణ, జీడి రాజు, పల్లెవేన అనిల్, వీరబోయిన సతీష్, కొంగల బక్కయ్య, ఊకంటి ఈశ్వరాచారి, పల్లెవేన సాగర్, పల్లెవేన రాజ్‌కుమార్, పల్లెవేన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌పై దళిత, బహుజన సంఘాల నిరసన



**ధర్మారం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవమానకరంగా రాసినట్లు ఆరోపిస్తున్న 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని వ్యతిరేకిస్తూ ధర్మారంలో దళిత, బహుజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. సీనియర్ దళిత నాయకుడు బొల్లి నందయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో హమారా ప్రసాద్ చిత్రపటంతో నిరసన చేపట్టి, చిత్రపటాన్ని దహనం చేశారు. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా పుస్తకం విడుదల చేయకుండా చర్యలు తీసుకోవాలని, హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సై ఎంబడి శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, దళిత బహుజన నాయకులు పెరుక బానేష్. చొప్పదండి మల్లేశం, రెడపాక శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నెరువట్ల అభిలాష్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ అమం ✓పెల్లి నారాయణ, రజక సంఘం అధ్యక్షుడు అర్ధవెల్లి రాము, కనాయకులు కల్లెపెల్లి లింగయ్య, కాశి పాక శ్రీనివాస్, శాతరాజుల సుమన్, మద్దునాల రాయమల్లు, మద్దునాల మల్లేశం, నాడెం మల్లేశం గౌడ్, జేరిపోతుల రజినీకాంత్, శనిగారం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**త్యాగాల చరిత్రను భావితరాలకు చాటాలి: సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి**





**కంగ్టి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటం, త్యాగాల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వల్బాపూర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి**



**వీణవంక, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండలం వల్బాపూర్ బస్టాండ్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి**



**చింతపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామ సమస్యలపై చర్చించారు. ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్ల రఘుమారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎమ్మెల్యే బాలునాయక్**



**చింతపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం పోలేపల్లి--రాంనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వనమైసమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో సీపీఎం బైక్ ర్యాలీ

**అయినాపూర్ నుంచి బైరాన్‌పల్లి వరకు భారీ ర్యాలీ**



**కొమురవెల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ సీపీఎం అయినాపూర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బైరాన్‌పల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలు, నినాదాలతో సాగిన ర్యాలీ ప్రజల్లో చైతన్యం నింపింది. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు తేలు ఇస్తారీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ర్యాలీలో సీపీఎం నాయకులు, ఐద్వా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఆర్కల నర్సారెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకం



**మంచిర్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బీసీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కంచరి, శిల్పకళ వంటి సంప్రదాయ వృత్తులతో విశ్వకర్మలు సమాజ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్నారని తెలిపారు. సంప్రదాయ నైపుణ్యాలతో పాటు ఆధునిక సాంకేతికతను నేర్చుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక, వృత్తి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వృత్తిదారులు పాల్గొన్నారు

## 18వ వార్డులో సమస్యలకు పరిష్కారం

**రోడ్డు మరమ్మతులు, హైమాస్ట్ లైట్ పునరుద్ధరణ**



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్‌లోని 18వ వార్డు అశోక్‌నగర్‌లో నెలకొన్న సమస్యలకు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి తక్షణమే స్పందించారు. చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోని కాలనీ రోడ్డును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు పనులు చేపట్టించారు. అలాగే పనిచేయని హైమాస్ట్ లైట్‌ను మున్సిపల్ సిబ్బందితో మరమ్మతు చేయించి వెలుగులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజు, బోనగిరి రవీందర్, ఇబ్రహీం, రామిల్ల శ్రీనివాస్, సురేష్, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బెయిల్ కోసం రూ.10 లక్షల డిమాండ్

**అర్ధరాత్రి ఏసీబీ రైడ్స్.. కీసర సీఐ, ఎస్సై అరెస్ట్**




**కీసర, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**
యూనిఫాంను కలెక్షన్లకు ఆయుధంగా మార్చుకున్న పోలీసులు ఏసీబీకి దొరికిపోయారు. కస్టడీ భయం చూపిస్తూ, పీడీఎస్ బియ్యం వ్యాపారి నుండి రూ. 10 లక్షలు దండుకోవాలని ప్లాన్ చేసిన కీసర స్టేషన్ అధికారులు.. చివరికి రూ. 5 లక్షలకు బేరం కుదుర్చుకుని ఏసీబీ వలలో చిక్కుకున్నారు. స్టేషన్ బెయిల్ కోసం బెదిరింపులు, ప్రతిరోజూ చికెన్ బిర్యానీలు, కూల్ డ్రింక్ల డిమాండ్లతో బాధితుడిని నరకం చూపించిన ఆ పోలీసు అధికారులు చివరికి దొరికిపోయారు. కీసర పీఎస్ పరిధిలో పీడీఎస్ బియ్యం కేసులో ఇరుక్కున్న ఒక వ్యక్తి వద్ద నుంచి కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి అంజనేయులు, సబ్ ఇన్స్పెక్టర్ జ్ఞానేందర్ రెడ్డి ఏకంగా రూ. 10 లక్షల లంచం డిమాండ్ చేశారు. బాధితుడు అంత ఇచ్చుకోలేనని వేడుకోవడంతో రూ. 5 లక్షలకు డీల్ కుదిరింది. అయితే ఈ కాష్ కొట్టే వ్యవహారం ఇక్కడితో ఆగలేదు. కేవలం డబ్బులే కాకుండా.. గడిచిన కొద్ది రోజులుగా బాధితుడిని తమ కంట్రోల్లో ఉంచుకుంటూ రోజూ బిర్యానీలు, లీటర్ల కొద్దీ కూల్ డ్రింక్లు తెప్పించుకోవడం, అసభ్య పదజాలంతో వేధించడం అలవాటుగా మార్చుకున్నారు. వేధింపులు భరించలేని బాధితుడు సీక్రెట్గా అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ఆధారాలు సేకరించిన ఏసీబీ డిఎస్పీ మజీద్ అలీ ఖాన్ పర్యవేక్షణలోని బృందం, వేటగాళ్లలా లంచం తీసుకునే సమయం కోసం వేచి చూసింది. మరోవైపు, వినాయక నిమజ్జనం డ్యూటీలో ఉన్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సెప్టెంబర్ 16 రాత్రి సమయాన్ని వేదికగా చేసుకుని బాధితుడిని కీసర చెరువు వద్దకు పిలిపించారు. నిమజ్జనం అలికిడి నడుమ ఎలాంటి అనుమానం రాదని ఎస్ఐ భావించాడు. కారులో కూర్చుని బాధితుడి నుంచి రూ. 5 లక్షల లంచం నగదు అందుకోగానే, చెట్ల పొదల వెనుక దాగి ఉన్న ఏసీబీ బృందం మెరుపు వేగంతో విరుచుకుపడింది. పక్కనే ఉన్న ఏసీబీ అధికారులను చూడగానే ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి కారు దిగి తప్పించుకునేందుకు పరుగులు తీసే ప్రయత్నం చేశాడు. కానీ, ఏసీబీ అధికారులు అతడిని కదలనివ్వకుండా చుట్టుముట్టి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. సీఐ అంజనేయులు సూచనల మేరకే ఈ వసూళ్లకు దిగినట్లు విచారణలో తేలడంతో ఆయనపై కూడా కేసు నమోదు చేశారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారుల దాడి అక్కడితో ముగియలేదు. అర్ధరాత్రి నుంచే కీసర పోలీస్ స్టేషన్లో పాటు ఇన్స్పెక్టర్ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డిల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. స్టేషన్లోని రికార్డులు, బియ్యం కేసు ఫైళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన ఖాకీలు ఇలా దందాలు, బిర్యానీల బెదిరింపులకు పాల్పడి ఏసీబీ కి దొరికిపోవడం పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ఈ విచారణ ప్రక్రియ ముగిసిన అనంతరం ఇద్దరు అధికారులను ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు. ప్రజలను రక్షించాల్సిన పోలీస్ అధికారులే పీడీఎస్ బియ్యం కేసుల ముసుగులో ఇలాంటి లంచాల రాకెట్ నడపడం గమనార్హం. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన పూర్తి విచారణ కొనసాగుతోంది.

## నగర నడిబొడ్డున యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణ హత్య

- **కారులో వచ్చి కత్తితో పొడిచి చంపిన వైనం.**
- **వైష్ణవి హత్యకు ప్రతీకారంగానే ఈ హత్య జరిగినట్లు అనుమానం.**



**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**
నిజామాబాద్ నగరం నడిబొడ్డున యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్యకు గురయ్యాడు. వైష్ణవి హత్యకు ప్రతీకారంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికశీగా అంచనా వేశారు. ఆరు నెలల క్రితం జరిగిన వైష్ణవి హత్య తరువాత ఆమె బంధువులు అగ్రహాశీతో రగిలిపోతున్నారు. ఈ తరహాలోనే పక్కా ముందస్తు ప్రణాళికతో కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపారు. ఈ సంఘటన జిల్లా కేంద్రంలోని ఉషా మయూరి మల్టీప్లెక్స్ థియేటర్ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇటీవల రాష్ట్రంలో సంచలనం సృష్టించిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ఆమె భర్త హరిబాబు నిందితుడుగా ఉన్నట్లు తెలిసింది. వైష్ణవి హత్యకు



ప్రతీకారంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వైష్ణవి ని అనుమానంతో హత్య చేసినట్లు కేసు నమోదు కాగా అతనిని అరెస్టు చేశారు. ఇటీవలే బెయిల్ పై బయటకు వచ్చిన హరిబాబు నిజామాబాద్ లో ఉన్నట్లు సమాచారం అందుకున్న వైష్ణవి తరపు వారు హరిబాబును మాటు వేసి అతి దారుణంగా కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన ఈ హత్య కేసు పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్ పరిశీలించి హత్య జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. హత్య జరిగిన ప్రాంతంలోని సీసీ ఫుటేజ్ ను పోలీసులు పరిశీలించారు. కారు లోంచి ఓ వ్యక్తి బయటకు వచ్చి కత్తితో పొడిచి అదే కారులో పరారైనట్లు సీసీ ఫుటేజ్ లో రికార్డ్ అయింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహమే లక్ష్యం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని క్రియేటివ్ మైండ్స్ ఒలింపియాడ్ ఫర్ ఎడ్యుకేషన్ సొల్యూషన్ రాష్ట్ర అధిపతి నజీర్ తెలిపారు. ఆసిఫాబాద్‌లో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిత, డీఈఓ సచితానంద చారి, యాదగిరి శేఖర్, శివరాత్రి యాదగిరి, పెద్దపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉమ్మడి జిల్లా అధిపతి కొప్పిశెట్టి భువనేశ్వర్, అధ్యక్షుడు పి. దేవభూషణం, ఆసిఫాబాద్ అధ్యక్షుడు వి. తిరుపతిచారి, ప్రధాన కార్యదర్శి బి. రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం రామకృష్ణాపూర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి డిస్పెన్సరీని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. వైద్య సేవలు, మౌలిక వసతులు, రోగులకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు సింగరేణి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణ, సింగరేణి మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతి నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, ప్రజల పోరాటాలు, త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ గ్రేడ్ సెక్షన్ ఆఫీసర్ విట్టల్, మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు, డైరెక్టర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్‌లోని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ కార్యదర్శి మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, రాజేశ్వర్, ముఖ్య సలహాదారు వనమాల సుధాకర్, క్లాస్-4 అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని పద్మానగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు వడ్ల భాస్కర చారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్నారు. విశ్వకర్మల అభివృద్ధికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి మహేశ్వర చారి, కోశాధికారి కాశ రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు గుగ్గిళ్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్యామల్లపల్లి బిక్షపతి, కార్యవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్

**నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు.. సీసీ కెమెరాలతో నిఘా**



**నిజామాబాద్ క్రైమ్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి గణేష్ మండపాన్ని జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 5,681 గణేష్ విగ్రహాలు ఏర్పాటు కాగా, అన్నింటికీ పోలీసుల భద్రత కల్పిస్తున్నట్లు చెప్పారు. గణేష్ మండపాల వద్ద బ్లూకోర్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో 24 గంటల పర్యవేక్షణ కొనసాగుతుందని, మండపాల అనుమతులకు ఆన్‌లైన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన రూట్లలో సుమారు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని, నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

## టీఎన్జీవో భవనంలో ప్రజా పాలన దినోత్సవం



**మంచిర్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీవో భవన్‌లో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్‌కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మీ వార్తలో ఉన్న పునరుక్తులు తొలగించి, పదాలను సరిచేసి పత్రికా శైలిలో ఇలా మార్చాను:

- ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీకి వేగం పెంచండి
- బీఎల్ఓలకు అధికారుల కీలక సూచనలు.. నిర్ణీత గడువులో ప్రక్రియ పూర్తి చేయాలి



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీపై నాగారం డివిజన్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఘట్‌కేసర్ సర్కిల్–6, ఉప్పల్ జోన్, మేడ్చల్––మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు, సిబ్బంది, బీఎల్ఓలు సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి సంబంధిత ఓటరుకు నోటీసులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు బీఎల్ఓలకు సూచించారు. కేటాయించిన పోలింగ్‌స్టేషన్ పరిధిలో నోటీసుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసులు అందజేసిన వివరాలు, స్వీకరణ సంతకాలు, ఇతర రికార్డులను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. నోటీసు అందుబాటులో లేని వ్యక్తుల విషయంలో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు బీఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తూ రోజువారీ పురోగతిని అధికారులకు నివేదించాలని సూచించారు.

## ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు: ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా పోలీసు కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖుల చిత్రపటాలకు నివాళులర్పించి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విధులను అంకితభావంతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్ర, ప్రజా పోరాటాలు, త్యాగాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు పి మౌనిక, బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది డిపిఓ కార్యాలయం ఏవో శివ కుమార్, సూపరిెంటెండెంట్లు సులోచన, సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ హాకీ అకాడమీకి ఎంపికైన 15 మంది జిల్లా క్రీడాకారులకు హాకీ స్టిక్స్‌తో పాటు రూ.30 వేల నగదును అందజేసి అభినందించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అదనపు ఎస్పీ మౌనిక, ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే, డిఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా విమోచన దినోత్సవం




**నిర్మల్ - భైంసా: సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భైంసా మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి, విమోచన పోరాట యోధుల త్యాగాలను స్మరించారు.ఈ సందర్భంగా చైర్మెన్ తుమొల్ల దత్తాత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని,స్వేచ్ఛ ప్రజాస్వామ్యం,సమానత్వం కోసం సాగిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,అధికారులు, కౌన్సిలర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మెదక్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విశ్వకర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక, గనుల, భూగర్భ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విశ్వకర్మల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనం తరం విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ ప్రతిమా సింగ్తో కలిసి పాల్గొన్నారు. విశ్వకర్మలకు రాజీవ్ యువ వికాసంలో అవకాశాలు కల్పించడంతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీవీ.శ్రీనివాస్ రావు అదనపు కలెక్టర్ మెంచు నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ ప్రముఖ వైద్యులు డా. నవీన్ చారి పంచాయతి రాజ్ ఎస్‌ఈ నర్సింలు, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్,విశ్వకర్మ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూనా రవి చారి, శ్రీనివాస్ చారి, సంగయ్య చారి, శంకర్ దయాల్ చారి, శ్రీనివాస్ చారి మిన్పూర్, నరసింహ చారి, వేణు చారి, కరాటే నగేష్ చారి, రాచపల్లి శ్రీనివాస్ చారి, ప్రవీణ్ చారి, మహేశ్వరాచారి ఆచార్యులు, నవీన్ చారి, చదువుల యాదగిరి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం చారి, సత్యనారాయణ చారి, శంకరయ్య చారి, విశ్వకర్మ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గంగాధర్, అశోక్ శ్రీనివాస్ చౌదరి, బాని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**నిర్మల్ - భైంసా: సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మీ––వినోద్ ప్రజాపాలన ప్రాధాన్యత,ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొప్పారం సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను సంఘం అధ్యక్షులు ఏగుల నర్సింలు ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్, సభ్యులు మర్రి సూర్యప్రకాష్, ఎంగళ బాలరాజు, చన్నం గారి సుఖేందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ, పార్దే నారాయణ, నర్ల నర్సింలు, కార్యదర్శి విశ్వనాథంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే పాలనకు ప్రాధాన్యం



**మంచిర్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాల్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. మంచిర్యాల జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, డీసీపీ ఏ.భాస్కర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నిర్మల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి):**
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. డీఎస్పీ శ్రీనివాస్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ ఎండి యూనస్ అలీ, సీఐలు కృష్ణ, సమ్మయ్య, మల్లేష్, గోవర్ధన్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**నిర్మల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి):**
నిర్మల్ కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ వేముల వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించగా, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిళ పాల్గొన్నారు. జిల్లాలో అమల వుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విప్ వివరించారు. ఉద్యానవన పంటల అభివృద్ధికి కృషి చేసిన మండల వ్యవసాయ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం లబ్ధిదారు పుట్ట సుమన్‌కు ఎలక్ట్రిక్ ట్రాలీ ఆటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్వో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**నిర్మల్ - భైంసా: సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసా మండలంలోని సిద్దూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాలేపు దుర్పతిబాయి (సుధాకర్) మాట్లాడుతూ ప్రజాసేవ,సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో సిద్దూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే అవినాష్,వార్డు సభ్యులు ఆకాష్, ముత్యాన్న, సాగర్, సవిత,పంచాయతీ కార్యదర్శి కైసర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, యువకులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మజీద్ కాంపౌండ్ వాల్‌కు రూ.2 లక్షలు



**నిర్మల్ - తానూర్: సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి(బి) గ్రామ మైనారిటీ సోదరులు మాజీ ఎమ్మెల్యే జి. విఠ్ఠల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మజీద్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించి పనులు పూర్తయ్యేలా సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తికావడంతో మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విఠ్ఠల్ రెడ్డి మాట్లాడుతూ ఝరి(బి) గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉత్తం భలేరావు,కుబీర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,షేక్ హాఫీజ్,ఆరిఫ్,సయ్యద్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక సన్నిధిలో మహా అన్నదానం



**నస్పూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద గురువారం మూడో రోజు మహా అన్నదానం నిర్వహించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, టీజేఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరిపై శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పీఆర్సీ, 6 డీఏ, ఓపీఎస్, ఈహెచ్ఎస్, పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా దాతల సహకారంతో ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులు గడియారం శ్రీహరి దంపతులను, టీజీఈజేఏసీ జిల్లా కార్యదర్శి జనరల్ వనజా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాచకొండ గోపాలరావు, సుదమల్ల హరికృష్ణతో పాటు హౌసింగ్ సొసైటీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి)**
నిర్మల్ పట్టణం సోఫీనగర్ లో విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం పరిశీలించారు. సందర్భంగా అధికారులను స్థలం, విద్యుత్ ఉపకేంద్ర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాపులను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిఈ నాగరాజు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పట్టణ పద్మశాలి సంఘ భవనంలో విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి రోజు ఒక పద్మశాలి కుటుంబం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు విద్య రవికుమార్ తెలిపారు. సోమవారం కుంకుమ పూజ, అన్నప్రసాద వితరణతో పాటు వినాయక శోభా యాత్రలో మహిళలచే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించేలా సేవలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ట్రైనీ కలెక్టర్ సురేష్ పామూరి ఐఏఎస్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మాతా, శిశు మరణాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతిరోజూ గృహ సందర్శనలు చేయాలని సూచించారు. పీహెచ్‌సీల్లో రికార్డులు, ఆరోగ్య సేవలను పర్యవేక్షిస్తూ రోగ నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం మాత్రమే తరలించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సూపరిండెంట్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య డాక్టర్ రవీందర్ డాక్టర్ సికందర్ వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలి

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**మెదక్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దివ్యాంగులు ఆత్మగౌరవంతో, స్వయం ఆధారితంగా జీవించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ఆరు నెలల్లో గుర్తించిన 461 మంది దివ్యాంగులకు 850 సహాయ పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల స్వయం ఆధారిత జీవనానికి సహాయ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. పరికరాల ద్వారా వారి చలనశీలత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితతతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రకు పటిష్ట భద్రత

**డయల్-112 కాల్స్‌పై తక్షణ స్పందన: ఎస్పీ మహేష్ బి.గితే**



**వేములవాడ, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేసి కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, నేరాల నియంత్రణపై సమీక్షించారు. డయల్-112 కాల్స్‌పై తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈనెల 23న జరిగే గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుని రూట్‌మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, నిర్ణీత సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియాపై నిఘా పెంచాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, రాహుల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతోత్సవం

**విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం, అన్నదానం**



**శంకరపట్నం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులోని వెంకయ్యగుట్ట వద్ద శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురోహితులు ముత్తోజు వెంకటస్వామి, సుమన్ శాస్త్రి, సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి పూజ, పతాకావిష్కరణ, విశ్వకర్మ యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఏటా జయంతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ.. అమరుల త్యాగాల స్మరణ**



**కరీంనగర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్లమెంట్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన యోధులు, అమరుల త్యాగాలను స్మరించుకోవాలని ఆయన అన్నారు. విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వయసు నీల్ రావు, స్థానిక కార్పొరేటర్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

**విమోచన దినోత్సవం జరిపే హక్కు బీజేపీకి లేదు: పంజాల శ్రీనివాస్**

**కరీంనగర్, సెప్టెంబర్ 17(తెలంగాణవాణి ప్రతినిధి)**



దేశభక్తి పేరుతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, విమోచన దినోత్సవం నిర్వహించే నైతిక హక్కు ఆ పార్టీకి లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జాతీయ జెండా, సీపీఐ జెండాను ఆవిష్కరించారు.నిజాం, రజాకారుల దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ రైతాంగం వీరోచితంగా పోరాడిందన్నారు. బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి నాయకులతో పాటు అనభేరి ప్రభాకర్‌రావు వంటి పోరాటయోధుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సాయుధ పోరాట చరిత్రను కనుమరుగు చేసేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకుంటామని, ఈ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ శానిటేషన్ విభాగంపై ఆరోపణలు

**రూ.32 లక్షల అవకతవకలపై రికవరీ ఎక్కడ? -- కౌన్సిలర్లు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



జమ్మికుంట మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో అవినీతి, నిధుల దుర్వినియోగం జరుగుతోందని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఒగ్గు రమేష్, పాతకాల మౌనిక అనిల్, యాట్ల సునీత అశోక్, శ్రీపతి స్వర్ణలత నరేష్ తదితరులు మాట్లాడారు. గతంలో సుమారు రూ. 32 లక్షల అవకతవకలు జరిగాయని, ఒక ఉద్యోగిని డిస్మిస్ చేసి మరో ఏడుగురికి క్రమశిక్షణ చర్యల నోటీసులు ఇచ్చినా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో రికవరీ జరగలేదని ఆరోపించారు. చెత్త వాహనాలు, ట్రాక్టర్ల వినియోగం, డీజిల్, బ్లీచింగ్ పౌడర్ తదితరాల కొనుగోళ్లలోనూ అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. శానిటేషన్ విభాగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాచర్ల రాజు, పొనగంటి విష్ణు, ఎగిత సుజాత అశోక్, కుతాడి తిరుపతి, దిడ్డి కోమల, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపాలిటీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ప్రజా పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**పతాకావిష్కరణలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. త్యాగధనుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, సమానత్వం కోసం మరో పోరాటం అవసరం

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ఆర్‌సీ)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేశ్ అన్నారు. హుస్నాబాద్‌లోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం కమ్యూనిస్టులు సాగించిన పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం ఫలాలు పేదలకు పూర్తిగా అందడం లేదని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, సిపిఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య,అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అంకుశవలి,అయిలేని వెంకటకిష్టరెడ్డి, ఎండి అక్బర్, అయిలేని నర్సిరెడ్డి, జంగ విజయ,దొంతరవేని రాజవ్వ,దొంతరవేని రజిత తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ సర్పంచ్‌కు ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



**శంకరపట్నం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**
కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని తాడికల్ సర్పంచ్ దుర్గపు సుజాతను గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. వైద్యులను అడిగి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పి, భర్త తిరుపతి భుజం తట్టి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వెంట టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఉన్నారు. సుజాత త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు.

## ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఆర్డీఓ బొద్దుల గంగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన అందించేందుకు అధికారులు, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డివిజనల్ పరిపాలన అధికారి తూము రవీందర్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బొద్దుల గంగయ్య, డివిజనల్ పరిపాలన అధికారి తూము రవీందర్ పటేల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు హాజీపూర్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి, రిజర్వేషన్లు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో 8వ వార్డు సభ్యుడు నరేష్ నాయక్, 3వ వార్డు సభ్యుడు రవి నాయక్, బీఆర్ఎస్ యువ నాయకులు లడ్డు నాయక్, అంబ్రు నాయక్, కిషన్ నాయక్, గంగారం, వెంకట్, ముకేశ్ తదితరులు, తండావాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పద్మాదేవేందర్‌రెడ్డి



**నర్సింగి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామ సర్పంచ్ కాబోజి నర్సింలు సోదరుడు కాబోజి హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట శంకరంపేట మండల మాజీ అధ్యక్షుడు పట్లూరి రాజు, నార్సింగి మండల మాజీ అధ్యక్షుడు మైలారం బాబు, గ్రామ మాజీ అధ్యక్షుడు యాదగిరి యాదవ్, మల్లుపల్లి సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు పిట్ల ఎల్లం, నయీమ్, నరసింగరావు, సంకాపూర్ శ్రీను, సంతోష్, మహేందర్, కిషన్, భూరే, దశరథ్, కార్తీక్ తదితరులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

## పసుపు కొమ్ములతో గణనాథుడి అలంకరణ

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**



కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో రెబల్స్ యూత్ సభ్యులు గణనాథుడిని పసుపు కొమ్ములతో ప్రత్యేకంగా అలంకరించారు. గణనాథుడి అలంకరణను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల తుకారాం గౌడ్ ప్రత్యేక అలంకరణపై సంతోషం వ్యక్తం చేశారు.

## రూ.1000 కోట్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



రామగుండం నగరంలో రూ. 1000 కోట్లతో అభివృద్ధి జరు గుతోందని చెబుతున్న పాలకవర్గం, కనీస మౌలిక వసతుల సమస్య లను పరిష్కరించలేక పోతోందని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు విమర్శించారు. వీధి దీపాలు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలపై అధికార పార్టీ కార్పొరేటర్లే నిరసన వ్యక్తం చేయడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, వ్యయ వివరాలను వెల్లడిస్తూ తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




**హుస్నాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ఆర్.సి)**
హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ వి.లలిత, అధ్యాపకులు, సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని వి.లలిత తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలోని చెత్త, ముళ్లపొదలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.కరుణాకర్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము డి రవీందర్, ఎస్ సదానందం, టి.నిర్మలాదేవి, బి లక్ష్మయ్య, ఏ.సంపత్ ,ఎస్. కవిత, కే.స్వరూప, జి. కవిత , ఆస్మాపిర్దోస్, ఓ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు కే.గీతాంజలి, ఎస్. రాములు, రికార్డ్ అసిస్టెంట్ టి. రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలుగు దినపత్రిక





## ఎన్‌టీపీసీ ప్రాజెక్టును సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సీఎస్టీ) సభ్యుడు జతోత్ హుస్సేన్ ఎన్‌టీపీసీ రామగుండం తెలంగాణ ప్రాజెక్టును సందర్శించారు. ఎస్టీ ఉద్యోగులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌టీపీసీ అధికారులతో సమావేశమై రిజర్వేషన్ల అమలు, సంక్షేమం, శిక్షణ, ఉద్యోగుల సమస్యలపై సమీక్షించారు. గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షిస్తూ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని హుస్సేన్ సూచించారు. అనంతరం ఎన్‌టీపీసీ తెలంగాణ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ డైరెక్టర్ డాక్టర్ పి. కల్యాణ్ రెడ్డి, ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ చందన్ కుమార్ సమంత, అధికారులు పాల్గొన్నారు.

## భామ్లా నాయక్ తండాలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### గిరిజన సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసింది: మాజీ సర్పంచ్ రాజు నాయక్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

భామ్లా నాయక్ తండాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి గత ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని రాజు నాయక్ పేర్కొన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, గిరి వికాసం ద్వారా సాగు సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అస్తిత్వ పోరాటానికి ప్రతీక తెలంగాణ

### ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి అడ్లూరి

**కరీంనగర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**



తెలంగాణ అస్తిత్వం, స్వేచ్ఛ, హక్కుల కోసం సాగిన అనేక పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వరకు సాగిన ఉద్యమాలను స్మరించుకున్న మంత్రి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లు, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య, విద్యా రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు ఘన నివాళి




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూరు గ్రామంలో కళాశక్తి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, బందగీ, ఆరుట్ల కమలాదేవి, సుద్దాల హనుమంతు, కాళోజీ, దాశరథి తదితరుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. వెట్టి చాకిరీ విముక్తి, భూమి, భుక్తి కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల త్యాగాలను గ్రామ మాజీ సర్పంచ్, సినీ నటుడు గోధూరు మురళి, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్, ఉప సర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్, కార్యదర్శి అర్షద్,విడిసి చైర్మన్ పడాల రాజన్న,చీమల రాజు, విష్ణు, గంగారం, భూమయ్య, దేవేందర్, మట్టెల శ్రీనివాస్,శ్రీధర్, శ్రీను, వంశీ,రాజేష్, లక్ష్మణ్, రాజేష్,కళా శక్తి కవులు కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

**కరీంనగర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, యజ్ఞాన్ని విశ్వబ్రాహ్మణ పురోహితులు కొత్తపెల్లి బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణుల వృత్తులు, సమాజానికి అందిస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. బీసీ సంక్షేమ శాఖ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి, డీడీ బీసీడబ్ల్యూ అనిల్ ప్రకాష్, డీడబ్ల్యూఓ సరస్వతి, అధికారులు, సిబ్బంది, విశ్వబ్రాహ్మణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో రక్షణ కరువు.. విద్యార్థినిపైకి దూసుకెళ్లిన వాహనం

### అర్ధరాత్రి హాస్టల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థిని మృతి

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



తిమ్మాపూర్ మండల కేంద్రంలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 17 ఏళ్ల విద్యార్థిని శ్రీ విద్య మృతి చెందింది. సిరిసిల్లకు చెందిన ఆమె జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా ద్వితీయ సంవత్సరం చదువుతూ కళాశాల సమీపంలోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం రాత్రి 11.40 గంటల ప్రాంతంలో స్నేహితులతో కలిసి బయటకు వచ్చిన సమయంలో మహాత్మానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన శ్రీ విద్య ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందగా, మరో విద్యార్థిని భావనకు తీవ్ర గాయాలయ్యాయి. హాస్టళ్లలో భద్రతా పర్యవేక్షణ లేకపోవడంపై తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి విద్యార్థులు బయటకు వస్తున్నా వార్డెన్లు, నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ హాస్టళ్లపై అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు ఇవ్వాలి

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు గొట్టిపాముల బాబూరావు

**భువనగిరి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి):**



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు గొట్టిపాముల బాబూరావు డిమాండ్ చేశారు. భువనగిరి అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యమకారులకు ఇంటి స్థలం, పెన్షన్, ఆరోగ్య బీమా, ఉచిత రవాణా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పొలిటికల్ జేఏసీ చైర్మన్ పూస శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ కమిటీ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కొడారి వెంకటేష్, ఉపాధ్యక్షులు కొత్త బాలరాజు, సభ్యులు మాటూరి అశోక్ షేక్ హమీద్ పాషా, సున్నం నర్సింహ, సుర్వి శ్రీనివాస్ లెక్చరర్ ఫోరం కన్వీనర్ కొడిమాల కృష్ణ, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ, భువనగిరి మాజీ మండలాధ్యక్షులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిషంగి విద్యాసాగర్, అంగన్వాడీ జేఏసీ దంతూరి బాగ్యమ్మ,ఆటో జేఏసీ గొర్ల లక్ష్మణ్, విద్యార్థి జేఏసీ బి. నరేష్ నాయకులు వినోద్ బాలూ గౌడ్ అనిల్, మట్టా ఆంజనేయులు, బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పునరుద్ధరించాలని ఆర్టీసీ ఎండీకి వినతి



**చిగురుమామిడి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేఖరి):**

హుస్నాబాద్ నుంచి మొగిలిపాలెం, రేకొండ, బొమ్మనపల్లి మీదుగా హైదరాబాద్‌కు నడిచే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని రేకొండకు చెందిన సామాజిక సేవకుడు, అధ్యాపకుడు సాయిని శ్రీనివాస్ కోరారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో నిలిపివేసిన ఈ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం తిరిగి నడపాలని కోరారు. దీనిపై ఎండీ సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## ప్లాస్టిక్ ప్లేట్ల నివారణకు స్టీల్ ప్లేట్ల విరాళం



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

మోహన్‌రావుపేట గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. దాతలు కోటే గంగాధర్, దాసరి గణేష్, అల్లగట్ట గంగాధర్‌లు 100 చొప్పున మొత్తం 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. వీటిని భక్తాంజనేయ సేవా సమితి కమిటీకి అందించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ సేవా సమితి కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ జాన వెంకటేష్, కార్యదర్శి నర్సారెడ్డి, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా సంగెం గ్రామంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు, అర్హతలను పరిశీలించారు. అర్హులైన వారికి నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శేఖర్, జీపీ సిబ్బంది ఉన్నారు.



## గోపగాని నాగమణికి 60 వేల రూపాయల చెక్కు పంపిణి

**రాజపేట సెప్టెంబర్: 17(తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని బొందుగుల గ్రామానికి చెందిన గోపగాని నాగమణికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ 60 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాల్ద శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ గోపగాని బాలయ్య వార్డు నెంబర్లు మరల శ్రీను శ్రీధర్ చంద్రశేఖర్ మరల రమేష్ కార్యకర్తలు అన్న మైన జగన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగు గ్రామస్తురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన ఆకుల స్వరూపకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ బదుగు భూమేశ్వర్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత-శ్రీనివాస్ అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును లబ్ధిదారురాలికి అందించారు. వైద్య చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఆకువత్తని నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు

### ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం

**పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 17, (తెలంగాణ వాణి):**



పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పెద్ద శంకరంపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, తహాసిల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతి కుమార్, ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు, భక్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామపంచాయతీలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజా సంక్షేమం, సుపరిపాలన కోసం అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, ఏఈ సుచరిత్ , సర్పంచులు, ఉపాధ్యాయులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్చల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**రాయికోడ్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికోడ్ మండలం కర్చల్ గ్రామంలో సర్పంచ్ కాపు ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యమని, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని సర్పంచ్ అన్నారు. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసంత్,ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాపూర్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



**రాయికోడ్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి పారిశుద్ధ్యం, తడి--పొడి చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దుర్గయ్య, వార్డు సభ్యుడు ప్రవీణ్, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను స్మరించుకుందాం

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ముకుంద్‌లాల్ మిశ్రా భవన్‌లో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడారు.

భూమి, వెట్టి చాకిరీ నిర్మూలన, ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య తదితరులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. నేటికీ భూమిలేని పేదలకు భూమి, రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉద్యోగాలు, ఉచిత విద్య, వైద్యం కోసం పోరాటాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, జి.రాజేశం, డి.నరేష్ పటేల్, కోనేటి నాగమణి, నాయకులు రాయకంటి శ్రీనివాస్, శివకుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

### ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపల్ చెన్నూరి గంగాధర్




**హుస్నాబాద్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
మేరా యువభారత్ వేదిక యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపల్ చెన్నూరి గంగాధర్ అన్నారు. మైభారత్ సేవా పక్వాడలో భాగంగా కళాశాలలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ, పచ్చదనం--పరిశుభ్రత, వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాల్లో విద్యార్థులు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి, మైభారత్ పోర్టల్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. కళాశాల ఆవరణలో స్వచ్ఛత శ్రమదాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చెన్నూరి గంగాధర్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరునహరి రణధీర్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఎస్. రాజు, సుధగోని సత్యనారాయణ, వి. సదాశివ్, బి.ఎల్లయ్య, బి. వాల్య, ఎస్.వెంకటముత్యం, సిహెచ్. విద్యాసాగర్, పి. చంద్రమోహన్, సిహెచ్ రాజిరెడ్డి, ఎస్. అశోక్, ఎం వెంకటేష్, ఏ. మమత, గ్రంథ పాలకులు ఆర్.వాసవి, శ్వేత ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తడ్కల్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి

### ఐక్యతతోనే విశ్వకర్మ సమాజ అభివృద్ధి: నరేందర్ చారి



**కంగ్టి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ చారి మాట్లాడుతూ సంప్రదాయ చేతివృత్తిదారుల సేవలు సమాజ అభివృద్ధిలో కీలకమని, విశ్వకర్మ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. యువత ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ధరణి పోయి భూభారతి వచ్చినా భూ సమస్యలు తీరలేదు

### ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్

**రాజాపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి విలేకరి):**



ధరణి స్థానంలో భూభారతి చట్టం వచ్చినా పేదల భూ సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. రాజాపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22ఏ జాబితాలోని ప్రభుత్వ భూములు, భూదాన్, అసైన్డ్, చెరువు శిఖం భూములపై కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించారు.భూ సమస్యల పరిష్కారంలో అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలను వెలుగులోకి తేవాలని, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న భూ కబ్జాలపై ప్రతిపక్షాలు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

## శక్తి సాయి నగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**మేడ్చల్ జిల్లా, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శక్తి సాయి నగర్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంగిశెట్టి రవీంద్ర సాగర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక రోజును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీరన్న, నరేష్, లక్ష్మి శ్రీనివాస్‌లతో పాటు బిజెపి మహిళా, యువ మోర్చా కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 17, (తెలంగాణ వాణి):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ లోని ప్రసిద్ధ కనక దుర్గమ్మ అమ్మ వారిని గురువారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అమ్మవారి కృపతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## లాలాపేట్, శాంతినగర్‌లో అక్రమ నిర్మాణాలకు చెక్

**రంగంలోకి దిగిన పురపాలక అధికారులు రెండు భవనాలు సీజ్**

**సికింద్రాబాద్ (తెలంగాణ వాణి) సెప్టెంబర్ 17:**
సికింద్రాబాద్ పరిధిలోని శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో నిబంధనలు అతిక్రమించి చేపడుతున్న అనధికార నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) అధికారులు ఉక్కుపాదం మోపారు. అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక బలగాల (స్పెషల్ టాస్క్ ఫోర్స్) బృందం రంగంలోకి దిగి కఠిన చర్యలు చేపట్టింది.మెట్టుగూడ విభాగపు సహాయ కమిషనర్ గారి ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగపు సహాయ కమిషనర్ శ్రీ సాయి బాబా గారి నేతృత్వంలో అధికారులు స్థానికంగా తనిఖీలు నిర్వహించారు. శాంతినగర్, లాలాపేట్ పరిధిలోని ఇంటి సంఖ్యలు 12-1-1517/1





మరియు 12-1-674 వద్ద ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు భవనాలను అధికారులు అక్కడికక్కడే మూసివేసి (సీజ్ చేసి) సీళ్లు వేశారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... నగరంలో అనుమతులు లేకుండా లేదా మంజూరైన ప్రణాళికకు విరుద్ధంగా చేపడుతున్న ఎలాంటి అనధికార నిర్మాణాలనైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన విధివిధానాలను అనుసరిస్తూ అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.భవన యజమానులు, నిర్మాణాలు చేపట్టేవారు పనులు ప్రారంభించే ముందే సంబంధిత అధికారుల నుంచి తగిన అనుమతులు తీసుకోవాలని, మంజూరైన ప్రణాళిక ప్రకారం మాత్రమే నిర్మాణాలు జరుపుకోవాలని వారు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు.

## విద్యుత్ కోతలపై రైతుల మహాధర్నా

### సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన.. రైతులకు మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సంఘీభావం

**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**
వ్యవసాయానికి విద్యుత్ కోతలు తీవ్రం కావడంతో పెద్ద శంకరంపేటలో రైతులు ఆందోళనకు దిగారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మహాధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వరి, పత్తి తదితర పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఉన్న సమయంలో ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.





రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా సమయాలు తెలియక పొలాల వద్ద జాగారం చేయాల్సి వస్తోందని, తక్కువ వోల్టేజీ కారణంగా మోటార్లు, స్టార్టర్లు కాలిపోయి నష్టపోతున్నామని తెలిపారు. రైతుల ఆందోళనకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్ హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ అధికారి శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 17, (తెలంగాణ వాణి):**
సేవా స్ఫూర్తిని, శ్రద్ధను చాటుతూ, హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హౌస్ కీపింగ్ విభాగం 'ప్రతి శుభ్రమైన ప్రదేశం వెనుక, శ్రద్ధ వహించే ఒక బృందం ఉంటుంది' అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు 2026ను ఘనంగా జరుపుకుంది. ప్రాంగణం పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా, ఆహ్వానించదగినదిగా ఉంచడానికి తెర వెనుక నిశ్శబ్దంగా పనిచేసే అంకితభావం గల బృందాన్ని ఈ వేడుక గుర్తించింది. వారి పని తరచుగా గుర్తించకపోవచ్చు, బహుశా అదే మంచి సేవకు గొప్ప నిదర్శనం. ప్రతిదీ సజావుగా సాగినప్పుడు, దానిని సాకారం చేసే వ్యక్తులు అరుదుగా కనిపిస్తారు.
హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, హౌస్ కీపింగ్ బృందం యొక్క నిబద్ధతను, బాధ్యతను





ప్రశంసించగా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, సజావైన ప్రాంగణ అనుభవాన్ని సృష్టించడంలో వారి సహకారాన్ని గుర్తించారు.
గణేష వందనతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో, వారం రోజుల పాటు జరిగే వేడుకల వీడియోను ప్రదర్శించారు. వినోద భరితమైన ఆటలు, బహుమతుల పంపిణీ, ఆ తరువాత హౌస్ కీపింగ్ బృంద సభ్యులతో ఉత్సాహ భరితమైన సాంస్కృతిక కార్యక్రమం జరిగాయి. తేనీరు విందుతో కూడిన ఆత్మీయ సమావేశంతో ఈ వేడుక ముగిసింది. దీంతో హౌస్ కీపింగ్ బృందం తాము విలువైనవారిగా, గౌరవించబడిన వారిగా భావించింది. దాని సందేశం చాలా సరళమైనది, గొప్ప సేవ అంటే ఎల్లప్పుడూ కనిపించడం కాదు, అది శ్రద్ధ చూపడం, నిలకడగా ఉండటం, ప్రతి అనుభవాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగేలా చేయడం ముఖ్యమన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం

### ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విజయరమణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను వివరించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రాయితీలు, విద్యార్థులకు అల్పాహారం, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారులు, ఆర్టీసీ డిపో, బైపాస్, పరిశ్రమల అభివృద్ధికి చర్యలు



చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డీసీపీ బి. రాంరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విమోచన దినోత్సవము



**సంగారెడ్డి :సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య మరియు కార్యదర్శి మనోజ్ కుమార్ అధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవము సంధర్భంగా గ్రంథాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి విముక్తి పొందింది.నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయారు.నిజాం రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా సాయుధ పోరాటం చేశారు.ఈ చారిత్రక సంఘటన జ్ఞాపకార్థం ఈ రోజును విమోచన లేదా విలీన దినంగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా గణేష్ నవరాత్రి అన్నదానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
స్థానిక ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు లేంకలపల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మున్సిపల్ సేవలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విమోచన పోరాట వీరులకు బీజేపీ ఘన నివాళి

### అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

### బోడకుంట సుభాష్



**పెద్దపల్లి , సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ విమోచన దినోత్సవశీ పురస్కరించుకుని అంతర్గాం బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాలని, అమరవీరుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బోడకుంట సుభాష్ అన్నారు. యువత తెలంగాణ చరిత్రను తెలుసుకుని దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆవుల విజయ్ పాల్, కొల్లూరి లక్ష్మణ్, గోలివాడ శ్రీనివాస్, మీడివెల్లి అంజనీ ప్రసాద్, తోటపల్లి సతీష్, ధర్మాజీ శ్రీనివాస్, బాధావత్ అనిల్ నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27 ఏళ్లుగా కొనసాగుతున్న ఆజాద్ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాలు

### చిన్నారుల చేతుల మీదుగా గణనాథునికి ప్రత్యేక పూజలు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు బాపూజీ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం చిన్నారుల చేతుల మీదుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులను ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ శాశ్వత శత్రువు

### కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అస్తవ్యస్తం: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైనందున దీనిని విలీన దినోత్సవంగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో విద్యుత్, సాగునీరు, యూరియా, సంక్షేమ పథకాల కొరతతో రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం సాధించాలి

### బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. కలెక్టరేట్‌లో 2026--27 మొదటి త్రైమాసిక జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. జిల్లాకు రూ.5,990.50 కోట్ల వార్షిక రుణ లక్ష్యం కాగా, జూన్ 30 నాటికి రూ.1,366.47 కోట్ల రుణాలు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, విద్య, గృహ రుణాలపై దృష్టి సారించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉదారంగా గృహ రుణాలు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను 100 శాతం లక్ష్యంతో మంజూరు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు బీమా పథకాలపై అవగాహన కల్పించి పూర్తి స్థాయిలో చేర్చాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం, యువతకు ఆర్‌సెటి ద్వారా ఉపాధి శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, ఆర్‌బీఐ ఏజీఎం వి.ప్రదీప్ చంద్ర, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి సింగరేణి బొగ్గు ఉత్పత్తి, రవాణాలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వాల పిలుపులను అమలు చేయడంలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## నిజాంను కీర్తించడం కాంగ్రెస్, బీఆర్ఎస్ కపట నాటకం: ఎన్.రాంచందర్ రావు

నిజాం నిరంకుశ పాలనను, రజాకార్ల అకృత్యాలను కీర్తిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న రాజకీయాలు సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవ, ఆపరేషన్ పోలో వల్లే హైదరాబాద్‌కు విముక్తి లభించిందని గుర్తుచేశారు. విమోచన దినోత్సవం సందర్భంగా పటేల్ విగ్రహం వద్ద రాంచందర్ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ దశాబ్దాలుగా పోరాడిందని గుర్తుచేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు, ఎంఐఎం ఒత్తిడి కారణంగా గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, కానీ అమరుల త్యాగాలను గౌరవిస్తూ నరేంద్రమోడీ సర్కార్ 2022 నుంచి అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు.

# ఘనంగా శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి

### చేతివృత్తిదారుల అభివృద్ధికి విశ్వకర్మ యోజన కీలకం: ప్రభాకర్‌రెడ్డి

**వనపర్తి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

బీజేపీ వనపర్తి జిల్లా కార్యాలయంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో చేతివృత్తిదారులు, సంప్రదాయ కళాకారుల పాత్ర కీలకమన్నారు. సంప్రదాయ వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. అర్హులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రహ్మంగారి గుడిలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, మెంటం పల్లి పురుషోత్తం రెడ్డి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ



కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, వారణాసి కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు భాషెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శివారెడ్డి,సరోజ మాజీ పార్లమెంట్ కో-కన్వీనర్ దాసరాజుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని మధుసూదన్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్,సుమిత్రమ్మ,కొండోజ్ గోపీనాథ్ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అరవింద్, మహిళా మోర్చా అధ్యక్షులు కవిత వెంకటేష్ నాయక్, నవీన్, చిన్న రాయుడు, రఘు,నవీన్ సాగర్,ఉండే కోటి, వెంకటేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా

### నాగారం, రాంపల్లి, ఘట్‌కేసర్‌లో అక్రమ షెడ్లు, అదనపు అంతస్తుల కూల్చివేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఏసీపీ శ్రీధర్, టీపీబీవో సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగారం, రాంపల్లి, ఘట్‌కేసర్ గ్రామాల్లో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లు, నిబంధనలకు






విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులను గుర్తించి కూల్చివేశారు. భవన నిర్మాణదారులు ముందుగా అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని ఏసీపీ శ్రీధర్ సూచించారు. మంజూరైన అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## మాజీ మంత్రి వనమాను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):**

మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు రేగా కాంతారావు తో ఆత్మీయంగా మాట్లాడారు. రేగా పై అక్రమ కేసులు పెట్టినప్పటికి అవన్నీ





తప్పుడు ఆరోపణలుగా తేలడం భగవంతుడి దయ అని ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉన్న వారిపై ఇలాంటి కుట్రలు జరుగుతాయని వాటిని ధైర్యంగా ఎదురుకోవాలని వనమా అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పార్టీని పటిష్ట పరిచేందుకు సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వనమా ఆశీస్సులు, ఆలోచన విధానం ఎంతో అవసరమని రేగా అన్నారు. కొంతసేపు జరిగిన ఈ భేటీలో జిల్లాకు సంబంధించిన రాజకీయ, ప్రజా సమస్యలతో పాటు, పలు రాజకీయ పరిణామాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

## రాజకీయాల నుంచి తప్పుకుంటా: ఆర్ఎస్ ప్రవీణ్

విద్యాశాఖ మంత్రిగా రేవంత్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్ పాలనలో గురుకుల విద్యార్థుల కిచ్చే ఆహారం ప్రమాదంలో పడిందన్నారు. గురుకులాలకు సరఫరా అయ్యే వస్తువుల్లో రూ.2 వేల కోట్ల కుంభ కోణాన్ని ఇదివరకే బయట పెట్టామని.. తాజాగా ఆహారంలో వాడే వస్తువుల్లో రూ.900 కోట్ల టెండర్లకు తెర తీశారని ఆరోపించారు. కుంభకోణాల్లో ఇది ఎపిసోడ్ నెంబర్ 2 అని చెప్పారు. గురుకులాల్లో ఆహార కల్తీ జరగబోతున్నదని.. తల్లిదండ్రులారా జాగ్రత్త అని కోరారు. గతంలో డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీలు ఉండేవని.. కలెక్టర్ల ఆధ్వర్యంలో మంచి ఆహారం అందించేవారని.. ఇప్పుడు ఈ వ్యవస్థను కేంద్రీకృతం చేశారని అన్నారు. ఒకటే సప్లయర్ ఇప్పుడు లక్షలాది మంది గురుకులాల విద్యార్థులకు ఆహారం అందిస్తారని పేర్కొన్నారు.

ముగ్గురు సంక్షేమ మంత్రులున్నా వారికి ఈ వ్యవస్థ మీద అవగాహన లేదన్నారు. ముగ్గురు మంత్రులు నోట్ ఫైల్ పట్టుకొని గన్ పార్క్ వద్దకు వస్తే తాను చర్చకు వస్తానని సవాల్ విసిరారు. నాకాఫ్ అనే ఏజెన్సీ ద్వారా ఈ ఆహారం సరఫరా కాబోతున్నదని.. నాసిరకం వస్తువుల సరఫరాకు రంగం సిద్ధం కాబోతున్నదని ఆరోపించారు. మార్కెట్ కన్నా ఎక్కువ ధరకు ఈ వస్తువుల సరఫరా చేసేలా టెండర్లు



ఖరారు చేశారని చెప్పారు. బ్రాండ్ లేని ఆహార వస్తువుల సరఫరాకు టెండర్లలో వెసలుబాటు కల్పించారన్నారు. తాండూరుకు బదులు ఆఫ్రికా నుంచి కందిపప్పు రాబోతున్నదని చెప్పారు. నాకాఫ్‌కు తెలంగాణకు సంబంధం లేదని.. ఆ సంస్థకు కుంభకోణాల చరిత్ర ఉన్నదని వెల్లడించారు. 15 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని అన్నారు. మార్క్‌ఫెడ్ నాకాఫ్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టిందని.. కమీషన్ల కోసం ఈ టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. నాకాఫ్ మంచి సంస్థ అని మంత్రులు నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తుంగ బాలు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్.శివకుమార్, సైదులు, ఇబ్రహీం పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి: గురుమూర్తి శివకుమార్



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

హసన్‌పర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకుడు, మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## 66వ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**హసన్‌పర్తి సెప్టెంబర్ 17 తెలంగాణ వాణి ప్రతినిధి**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. డీలర్ షాపుల వద్ద లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందించడమే లక్ష్య మన్నారు. ఆహార భద్రతకు రేషన్ కార్డు కీలక ఆధారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ మాజీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, అరెల్లి వెంకటస్వామి,జన్న రవీందర్, ఎల్ఐసి వెంకన్న, పెద్దమ్మ నరసింహ రాములు,గరిగే రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ కిసాన్ మోర్చా నాయకుడు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని తన నివాసంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పూజా మందిరంలో మోదీ ఆయురారోగ్యాలతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించి, అనంతరం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మనిర్భరత దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశ ప్రజల కోసం మోదీ మరిన్ని సంవత్సరాలు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డిపో నుంచి నూతన బస్సు సర్వీసులు

### శ్రీకాకుళం, అమలాపురం, నర్సాపురానికి సూపర్ లగ్జరీ సర్వీసులు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగూడెం డిపో నుంచి శ్రీకాకుళం, అమలాపురం, నర్సాపురానికి నూతన బస్సు సర్వీసులను గురువారం నుంచి ప్రారంభించినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. భద్రాచలం నుంచి సాయంత్రం 5.15 గంటలకు బయలుదేరి కొత్తగూడెం మీదుగా శ్రీకాకుళం చేరుకునే సూపర్ లగ్జరీ సర్వీసు, పాల్వంచ నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి అమలాపురం చేరుకునే సర్వీసు, కొత్తగూడెం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి నర్సాపురం చేరుకునే సర్వీసులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరుకు అదనపు డీలక్స్ సర్వీసులు కూడా నడుపుతున్నామని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com